**విజయవాడ,**

**తేది : 12.03.2016.**

**గౌరవ ముఖ్యమంత్రి గారికి,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,**
**హైదరాబాద్.**

**ప్రచురణార్థం:** ఈరోజు 10 వామపక్ష పార్టీలు రాయలసీమ సమస్యలపై ముఖ్యమంత్రికి పంపిన మెమోరాండం ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : వెనకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ – సాగునీటి ప్రాజెక్టులు ఒక సంవత్సరంలో పూర్తి చేయుట గురించి...**

వెనకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కావాలని, సాగునీటి ప్రాజెక్టులు అన్నీ ఒక్క సంవత్సరంలో పూర్తి చేయాలని వామపక్షపార్టీలు కోరుతున్నాయి.

ఆంధ్రద్రేశ్‌లో రాయలసీమ ప్రాంతం అన్ని రంగాల్లోనూ వెనుకబడి వున్నది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీ హామీ ఆచరణలో డొల్ల అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కాలంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికిగానీ, కడప ఉక్కు ప్రాజెక్టు కోసంగానీ, అనంతపురం కేంద్ర విశ్వవిద్యాలయం కోసంగానీ చేసింది శూన్యం. విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధికి చర్యలు లేవు. చాలా ప్రాంతాల్లో త్రాగడానికి నీరు లేకపోయినా పరిష్కార మార్గాలు ఏమీ చేయలేదు. మైనింగు ఆదాయంగానీ, ఎర్రచందనం ఆదాయంగానీ, టిటిడి ఆదాయంగానీ రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి వినియోగించవచ్చుకదా అని ప్రజలు కోరుతున్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక, అలాగే నిత్య కరువులతో రైతులు వలసబాట పట్టినా చేసింది ఏమీలేదు. రైతుల ఆత్మహత్యలు విపరీతంగా పెరిగాయి. ఎక్స్‌గ్రేషియో సగం మందికి కూడా ఇవ్వలేదు. వెనుకబడ్డ రాయలసీమ విద్యార్థుల ఉపాధికోసం – రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజోన్‌గా ప్రకటించాలన్న కోర్కెను పెడ చెవిన పెట్టడమేగాక, జి.వో.నెం 20ద్వారా రాయలసీమను ఫ్రీజోన్‌చేసి మెడికల్ సీట్లలో అన్యాయం చేశారు. కనుక రాయలసీమ ప్రాంత వెనకబాటుతన్నాన్ని అధిగమించానికి ఈ క్రింది చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

**డిమాండ్స్ :**

**(1)** హంద్రీ–నీవా, గాలేరు–నగరీ, తెలుగు గంగ ప్రాజెక్టులను ఒక్క సంవత్సరంలో పూర్తి చేయడానికై ఈ వార్షిక బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలి.

**(2)** తిరుపతిలో ఐఐటి, అనంతపురంలో సెంట్రల్ యూనివర్శిటీ, కర్నూలులో ట్రిపుల్‌ఐటి మరియు ఉర్దూ యూనివర్శిటీలు, కడపలో జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యూనివర్సిటీని 2016–17 విద్యా సంవత్సరం నుండి ప్రారంభించాలి.

**(3)** కడప జిల్లాలో భారీ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వరంగంలో నిర్మించాలి. తక్షణం పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

**(4)** చిత్తూరు జిల్లాలో మన్నవరం బిహెచ్‌ఇఎల్ ప్రాజెక్టును తొలుత ప్రకటించిన రూ.6,500 కోట్లతో కొనసాగించాలి. కర్నూలులో ప్రకటింపబడిన మిసైల్ టెస్టింగ్ సెంటర్, రైల్వే కోచ్ రిపేర్ వర్క్‌షాపులను కేంద్ర ప్రభుత్వం తక్షణం ప్రారంభించాలి.

**"త్రిప్పి చూడగలరు"**

**(5)** వెనుకబడ్డ రాయలసీమలో ఖనిజ వనరులను వినియోగించి పరిశ్రమలు నిర్మించేందుకు అవసరమైన పారిశ్రామిక రాయితీలను 10సం॥లు అమలు చేయాలి.

**(6)** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఎయిమ్స్ స్థాయి ఇచ్చి అభివృద్ధి చేయాలి. తిరుపతిలో శంకుస్థాపన చేసిన కేన్సర్ ఆసుపత్రిని అక్కడే ప్రారంభించాలి.

**(7)** ఖండలేరు రిజర్వాయర్ నుండి చిత్తూరు జిల్లా త్రాగు నీటి అవసరాలకై గతంలో మంజూరైన రూ. 6,700కోట్ల పథకాన్ని యధాప్రకారంగా అమలు చేయాలి. తిరుపతి దేవస్థానం నిధుల నుంచి రాయలసీమలోని చిత్తూరు, మదనపల్లి, అనంతపురం, ఆదోని, రాయచోటి మరియు కర్నూలు నగరాల మంచినీటి కొరత తీర్చడానికి రూ.500 కోట్లు కేటాయించాలి.

**(8)** అనంత ఎడారి నివారణ పథకాన్ని అమలుచేయాలి.

**(9)** ఎర్రచందనం, అలాగే మైనింగు అమ్మకం ద్వారా వచ్చిన నిధులను రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల పూర్తికి ఖర్చు చేయాలి.

**(10)** గత సంవత్సరం ముఖ్యమంత్రి ఈ ప్రాంత 4 జిల్లాలకు ప్రకటించిన అభివృద్ధి అంశాలన్నీ అమలుపై తక్షణం శ్వేతపత్రం ప్రకటించాలి. రాయలసీమ ప్రాంతానికి నికర జలాలలోనూ, నిధులలోనూ, ప్రాధాన్యతాక్రమంలో కేటాయింపులుండాలనే కోర్కెను గుర్తించి అమలు చేయాలి. అలాగే శ్రీశైలంలో 854 యండిడియల్‌ను కొనసాగించాలి.

**(11)** అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్‌గా ప్రకటించి రాయలసీమ ప్రాంత యువతకు ఉపాధిలో ప్రాధాన్యత ఇవ్వాలి.

**(12)** రాయలసీమ ప్రాంతంనుండి అమరావతికి అనుసంధానం చేయడానికి ప్రతిపాదింపబడ్డ రహదారులను తక్షణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే మంజూరైన గుంటూరు – గుంతకల్ రైల్వేలైను డబ్లింగ్ మరియు విద్యుతీకరణకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి. నంద్యాల – కర్నూలు రైల్వే మార్గాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతగా స్వీకరించాలి.

**(13)** ఈ ప్రాంతంలోని మౌళిక వసతుల అభివృద్ధికి అలాగే విద్యా, వైద్య రంగాల విస్తరణకు ప్రతి జిల్లాకు 5 వేల కోట్లు చొప్పున 5 సం॥లకాలవ్యవధిలో లక్షకోట్లు కేటాయించి ఖర్చుచేయాలి.

**అభివందనములతో...**

| | | |
|---|---|---|
| | | సం/– |
| **పి.మధు**<br>సిపిఐ(యం) | **కె.రామకృష్ణ**<br>సిపిఐ | **వై.సాంబశివరావు**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| | సం/– | |
| **గుర్రం విజయకుమార్**<br>సిపిఐ(యంఎల్) | **యం.వెంకటరెడ్డి**<br>యంసిపిఐ(యు) | **ఎన్.మూర్తి**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| సం/– | | | |
| **చిట్టిపాటి వెంకటేశ్వర్లు**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **బి.ఎస్ అమర్ నాథ్**<br>యస్‌యుసిఐ(సి) | **పి.వి.సుందరరామరాజు**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **జానకి రాములు**<br>ఆర్‌యస్‌పి |